LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

D.R. UTTHAMA DAYS INN

**డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు**

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల శాకాహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుండి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.

టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 9 | 2.3.2001 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవనప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# శాసనసభ కంటే చాకిరేవు నయం!

చాకిరేవు
శాసనసభ
ఏదైతేనేమి
ఎవరైతేనేమి
పోటి పడి కాట్లాట...

అని మహా కవి శ్రీశ్రీ ఎప్పుడో చెప్పిన సూత్రం ఇప్పటి మన నేతలకు భగవద్గీతలో శ్రీకృష్ణోపదేశం వలె కన్పిస్తున్నట్లుంది. శాసన సభను తమ పోటీలకు, మాటల కాట్లాటకు మాత్రమే వాడుకుంటున్నారు. గత వారం రోజులుగా మన శాసనసభ నడుస్తున్న తీరు చూస్తుంటే ఎవరికైనా రోత కల్గక మానదు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజాయితీని శంకించే అంశాలు చర్చకు వచ్చాయి ఈ వారంలో. అందులో ఆయన ఇటీవలి కాలంలో సంపాదించిన అక్రమ ఆస్తుల అంశం ముఖ్యమైనది; ఆయన అంతేవాసులకు చెందిన కామినేని హాస్పిటల్ వారికి మెడికల్ కాలేజి మంజూరు చేసే అంశం రెండవది. ఇతరత్రా విషయాలు ప్రక్కన పెట్టినా ఈ రెండు అంశాలపై మాత్రం నిజానిజాలు ప్రజలకు తెల్పవల్సిన బాధ్యత ఇటు ప్రతిపక్షం పైనా, అటు ప్రభుత్వ పక్షంపైనా వుంది. అధికారంలో వుండే వారు నిజాయితీగా వుండడమే కాదు, వున్నట్లు ప్రజలను నమ్మించడం కూడా అవసరం. సిఎల్పీ నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఆస్తుల పెంపుపై గతంలో కూడా చాలా సార్లు మాట్లాడారు; కాని చంద్రబాబు ఒక్కసారి కూడా వాటికి సరైన సమాధానం చెప్పలేదు. ఇప్పుడు ఇదే ఆరోపణ ఢిల్లీలోని ఒక పత్రిక, ఇంటర్నెట్‌లో తెహల్కా అనే డాట్ కామ్ వెబ్‌సైట్ చేశాయి. చంద్రబాబు నాయుడు దేశంలోని రాజకీయ వాదులందరికంటే సంపన్నుడుగా మారాడని, ఆయన ఆస్తుల విలువ రెండువేల కోట్లు మించి పోయిందని ఈ వెబ్‌సైట్ ఒక కథనం ప్రచురించింది. ప్రతిపక్షం నేతలు ఆరోపణలు చేస్తే అవి రాజకీయ దురుద్దేశాలతో చేసినవని కొట్టి పారేయవచ్చు. కాని ఇంటర్‌నెట్ వెబ్‌సైట్లు చంద్రబాబుకు ఎంతో ఇష్టమైనవి; ఆ సైట్లు కూడా ఆయన తమ డార్లింగ్ వలె భావిస్తాయి. ఇప్పుడు ఆరోపణ చేసింది అటువంటి వెబ్‌సైట్ కాబట్టి కనీసం దీనికైనా సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు.

తాను ఏ తప్పు చేయలేదని నమ్ముతుంటే ఈ ఆరోపణలకు సమాధానం చెప్పడానికి సందేహించవల్సిన అవసరం లేదు; కాని చంద్రబాబు సమాధానం వదిలేసి ఎదురు దాడికి దిగాడు. రాజశేఖరరెడ్డిపై వ్యక్తిగత ఆరోపణల వర్షం కురిపించాడు. ఎగతాళి చేశాడు, వెక్కిరించాడు. కనీసం ఈ ఆరోపణలపై విచారణకు సమ్మతించమని కోరారు కాంగ్రెస్ వాదులు; దానికి కూడా ముఖ్యమంత్రి సిద్ధపడలేదు. తన ఎమ్మెల్యేల చేత గట్టిగా అరిపించి, కేకలు వేయించి రచ్చ సృష్టించి ఆ ప్రస్తావనను ప్రక్కదారి పట్టించేశాడు ముఖ్యమంత్రి. ఏ తప్పు చేయకుంటే ఎదుకింత భయం?

రాజశేఖరరెడ్డి వేసిన ప్రశ్న సూటిగా వుంది. 1983లో తెలుగు దేశం అధికారంలోకి వచ్చేటప్పటికి చంద్రబాబు నాయుడు తన ఆదాయం సంవత్సరానికి 36వేల రూపాయలని ఇన్‌కం టాక్స్ వారికి నివేదించాడు; 1999లో అదే ఇన్‌కం టాక్స్ శాఖకు రిటర్న్ సమర్పిస్తు తన ఆదాయం ఏడాదికి 20 కోట్లు అని పేర్కొన్నాడు. ఈ మధ్యలో ఏ వ్యాపారం చేసి ఇన్ని కోట్ల ఆదాయం పెంచుకున్నాడు అని అడిగాడు రాజ

తరువ 7వ పేజీలో

## మరీ ఇంత పచ్చి అబద్ధాలా?

తన అక్రమ ఆస్తులపై వచ్చిన విమర్శలకు సమాధానం చెప్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా బాలాయపల్లి వద్ద తనకు 300 ఎకరాల భూమి వుందని చెప్తున్నారని, అక్కడ తనకు ఒక్క సెంటు భూమి కూడాలేదని బల్లగుద్ది వాదించాడు. శాసన సభలో ఆయన అంత పచ్చి అబద్ధం అంత గట్టిగా చెప్పినా తీరు చూస్తే - అందరు రాజకీయవాదులు ఇంతే కదా అన్న బాధ కల్గింది. ఆయన ఇతర అక్రమ ఆస్తులు మనం

తరువ 7వ పేజీలో

థాయిలక్స్ ఎంటర్‌ప్రైజెస్ వారిచే థాయిలాండ్‌లో తయారైన

ISO 9002

**థాయిలక్స్ బ్రాండ్ స్కాంపీ ఫీడ్**

Imported

**శుభప్రారంభం**

5.3.2001 తేది సోమవారం ఉదయం 9.30 - 10.30 గంటల మధ్య జరుగును

దిగుమతిదారులు మరియు అధీకృత పంపిణీదారులు

**థాయిలక్స్ ఫీడ్స్**

16-3-521, రామమూర్తినగర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ప్రక్కన, నెల్లూరు . 3

ఫోన్స్ ఆఫీసు : Cell 98491 57734, రెసిడెన్స్ : 08622-71575

అధ్యక్షులు : **శ్రీ బి. రాజయ్య గారు**
ఛేర్మన్, జిల్లా ఆక్వా ట్రేడర్స్ అసోసియేషన్

ప్రారంభకులు : **శ్రీ సామంతు గోపాలరెడ్డి గారు**
గౌరవాధ్యక్షులు, జిల్లా రొయ్యలరైతు సంక్షేమ సంఘం

ఫీడ్ లాంచింగ్ : **శ్రీ దువ్వూరు రాధాకృష్ణారెడ్డి గారు**
అధ్యక్షుడు, జిల్లా రొయ్యలరైతు సంక్షేమ సంఘం

పై కార్యక్రమమునకు అందరూ విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా ప్రార్థన.

... ములుమూడి సుబ్బరామిరెడ్డి
ప్రొప్రయిటర్, కోవూరు

**థాయిలక్స్ ఫీడ్ ప్రత్యేకతలు**

- రొయ్యల మేత తయారీలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లక్స్ ఎంటర్‌ప్రైజెస్, తైవాను దేశపు వారి అత్యున్నత సాంకేతిక సహకారంతో థాయిలక్స్ ఎంటర్‌ప్రైజెస్ పబ్లిక్ కంపెనీ థాయిలాండ్ వారి విశిష్ట తయారి.
- ISO 9002 సర్టిఫైడ్ కంపెనీ
- అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన స్కాంపీ రొయ్యల మేత పూర్తి విదేశీ తయారీతో దిగుమతి చేసుకొనబడుతుంది.
- ఎక్కువ ప్రొటీన్లు, ఎక్కువ FATS, తక్కువ FIBERS (వ్యర్థములు) కలిగిన మేత.
- 6 గంటల వరకు నీటిలో కరగదు, రూపము మారదు.
- చెరువు అడుగునీరు కలుషితము కాదు.
- అమ్మోనియం గ్యాస్‌ల ఉత్పత్తిని అరికట్టుతుంది.
- తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు.
- నాణ్యమైనది, నమ్మకమైనది.

**మేత యొక్క గుణములు మరియు ధరల పట్టిక**

| Grade | Shape | Proteins not less than % | FATS not less than % | Fibers not more than % | Moisture not more than % | Packing in Kgs. | FARMER Price per Bag in Rs. |
|---|---|---|---|---|---|---|---|
| 044 (S) | Crumble | 32 | 4 | 6 | 12 | 20 | 620/- |
| 044 | Crumble | 32 | 4 | 6 | 12 | 20 | 600/- |
| 045 (S) | Pellets | 32 | 4 | 6 | 12 | 20 | 570/- |
| 045 | Pellets | 30 | 4 | 6 | 12 | 20 | 560/- |

మండలాల వారీగా ఏకైక అధీకృత డీలర్‌షిప్‌లకై సంప్రదించండి.

మా ఇతర ఇంపోర్టెడ్ ఉత్పాదనలు: Thailuxe Tiger Feed, TEA-SAPONIN, TEA-SEED POWDER, ZEOLITE

# మాతృదేవోభవ:



నిర్యాణం : 1995 మార్చి 1 తేది

## స్వర్గీయ శ్రీమతి రుక్మిణమ్మ

(స్వర్గీయ తిక్కవరపు బాబురెడ్డిగారి ధర్మపత్ని)

**మా మాతృమూర్తి ఆరవ వర్ధంతి**

సందర్భంగా

ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ ...

ఆమె ఆత్మీయులైన వారందరికీ

ఆ మాతృదేవత ఆశీస్సులు కోరుకుంటూ ...

... డాక్టర్ టి. సుబ్బరామరెడ్డి

కుటుంబసభ్యులు